జిన్ జిలాబీ

MD. ఇంతియాజ్ అహమద్

చుట్టూ చీకటి. చిటుకు, చిటుకుమంటూ చిన్న చినుకులు పడుతున్నాయి. ఎండకు ఎండిపోయిన కాలువమీద చిన్న రైల్వే ఒంతెన, ఆ ఒంతెనకింద ఓ స్త్రీ తనపిల్లలకు ఏవో ఏరి యిస్తూంది.

ఇక్కడనుంచి నాలుగుమైళ్ళు ఎల్టాలవరకూ నడచి వెళితేకాని గుంటూరు రైల్వేస్టేషన్ తగలదు. అల్లంతదూరాన విద్యుత్‌దీపాల వెలుగు ప్రసరిస్తుంది. నాలుగుమైళ్ళు ఎలా నడవాలి?

ఇంజను ట్రయిల్ యిచ్చి ఎండి అగిపోవటం, నాలుగుమైళ్లేగా నడవలేనా అనే ఉద్దేశంతో నేను బయలుదేరాను. కాళ్ళు లాక్కువచ్చి ఒంతెనమీద చతికిలబడ్డాను.

"చీకట్లో ఏంటి ఏరుకుంటున్నారు? అని ఆ స్త్రీ నుద్దేశించి అడిగాను. "నీవనేదో నీవు చూసుకో. మా సంగతి నీ కెందుకు" అని అవిడ అంది. ఇలాంటి సమాధానం ఎదురౌతుందని నేను ఊహించలేదు. అయినా వాళ్ళు ఏరుతున్న వస్తువులేమిటో చూడాలి అనే కుతూహలం నాలో పెరిగింది. నా ఎయిర్‌బ్యాగ్ కవరులోవున్న పెన్ టార్చి తీసి వాళ్ళు ఏరుతున్న వస్తువులపై వేశాను. ఒక ఎండు తాటిఆకు క్రింద చిన్న ఎముకలు, బొగ్గు ముక్కలు, పిడకముక్కలు యింకా ఏవేవో వున్నాయి. టార్చి వెలుగు వాళ్లమీద పడిందో లేదో ఒలాబిలాచుంటూ నలుగురు పిల్లలూ తల్లి దగ్గరకు వెళ్లిపోయారు.

ఈసారి టార్చిలైటు వెలుగు తల్లీ, పిల్లల ముఖాలమీద వేశాను. అంతే గుండె గుభేలుమంది. అవిడ చాలా అందంగానూ వుంది. పిల్లలు చాలా ముద్దుగావున్నారు. అయితే వాళ్ళ కాళ్లచేతులు వీపు వైపుకు తిరిగివున్నాయి. అంటే వీళ్ళు మనుషులు కాదన్నమాట. దయ్యాలు అని అర్థమైంది. చేతిలోని టార్చి ఫణకటం మొదలైంది. భయంతో గుండె వేగంగా కొట్టుకొంటుంది. మెదడులో రక్తం ఒక్కసారి గడ్డకట్టినట్లు అయింది. నరనరాల్లో ఏదో విద్యుత్తు ప్రసరించినట్లయి, రోమాలన్నీ నిక్కబొడుచుకున్నాయి. ఈ ప్రదేశాన్ని సాధ్యమైనంత తొందరగా వదిలిపెట్టి వెళ్లిపోవాలి. లేకుంటే ప్రమాదం ముంచుకొచ్చేటట్లు వుంది.

ఇక్కడ యింకెన్ని దయ్యాలు వున్నాయో, నన్ను ఏం చేస్తాయో నన్న భయం కలిగింది. టార్చిలైటు వేసి ఆ స్త్రీని పిల్లలను ఎప్పుడైతే నేను చూశానో అవిడ నాలాగే కంగారుపడుతుంది. పిల్లల చేతులుపట్టుకొని లాక్కుని తీసుకుపోతుంది. అందరిలోనూ చిన్నపిల్లవాడు దిగ్గునలేచి ఏడుస్తున్నాడు. మిగతా ముగ్గురు ఆడ పిల్లల తల్లిని అనుసరించారు. పిల్లల చేతుల్లో చిన్నచిన్న ఎముకలు, పేడముక్కలు, బొగ్గుముక్కలు వున్నాయి. అప్పుడే బొగ్గుముక్కలు తిన్నారేమో పెదాలకు నల్లగా మసి అంటుకొని వుంది.

ఏం మనుషులో ఏమో చీకటిపడ్డా తిరగరా నిచోట్ల తిరుగుతుంటారు. అనిపోటికి రావటం నాదే తప్పు అంటూ నన్ను ఉద్దేశించి అంది. పరుగులాంటి నడకతో కంగారుగా వెళ్లిపోతుంది.

నేను అప్రయత్నంగా పది అడుగులు అవిడ వెళుతున్నవైపే వేశాను. మరల సందేహం వచ్చింది. ఇదేంటి నన్నుచూసి ఈవిడ దడుస్తుంది. అనవసరంగా ఈవిడినిచూసి నేను దడుచుకున్నాను. నాలో ఒకవిధమైన మొండి ధైర్యం కలిగింది. మనుష్యులనుచూసి దయ్యాలు దడుస్తాయా? ఏమో? ఈవిడ సంగతేమిటో కనుక్కోవాలి. ఇక అవిడవెంటపడ్డాను.

"ఓ అమ్మాయి నిన్నేంచేయను ఆగు. మునుపు నీవెప్పుడో పిల్లలతో ఆత్మహత్యకు పాల్పడ్డావు, బలవంతపు చావువల్ల మీకు కోరికలుతీరక పిశాచాలుగా మారారు. అవునా? నా ఈ ప్రశ్నకు సమాధానంచెప్పు. వెంటనే తిరిగి వెళ్లిపోతాను"అని నేను అవిడతో అన్నాను. ఈమాటకు అవిడకు కోపంవచ్చినట్లుంది. చెలుతున్న మనిషి అగి మెలా ఒంది.

"మేము మీ మనుషుల్లాగా పీకికిచాళ్లం కాదు. పిటికిమాటికీ తగాదాలు పడటం, కోరికలు తీరలేదనో, దారిద్ర్యం భరించలేకనో ఆత్మహత్య చేసుకోము. నాకు నలుగురు పిల్లలు వున్నారు. నా భర్త నన్ను ప్రేమగా చూస్తాడు. తెలుసా? ఇక్కడనుంచి తూర్పువైపు మూడుమైళ్ల దూరంలో మా స్థావరంవుంది. అక్కడకు నేను చేరుకోవాలి. మర్యాదగా నీవువచ్చిన దారిన వెళ్లిపో. లేకుంటే నీ ప్రాణాలకే ముప్పు"అని కూడా హెచ్చరించింది.

"నీ పేరుచెప్పవా? నీ మాటల్నిబట్టి నీవు నాకు అపకారం చేయవని అర్థం అయింది" అన్నాను.

"నా పేరు జిన్‌జిలాబి. కొద్దిమార్పులతో మేము మీ మనుషుల్లాగే వుంటాము. మేము మీరు నివసించేచోట వుండము. కాబట్టి మేము మీకు తెలియము."

ఈమాట వినగానే నాకు యింకా ధైర్యం వచ్చేసింది. వీళ్ల స్థావరం చూసితీరాలి అనే పట్టుదల పెరిగింది. ఇది రాత్రిసమయం అనీ, నేను దయ్యాలతో మాట్లాడుతున్నాను అనే విషయాన్ని పూర్తిగా మరచిపోయాను. ఒక స్నేహితురాలితో మాట్లాడుతున్నట్లే అనిపించింది.

"జిన్‌జిలాబి అనలు దయ్యాలతో మనిషి మాట్లాడే అవకాశమే దొరకదు. ఈవేళకాని వేళ ప్రత్యక్షంగా నిన్ను చూసికూడా బయపడకుండా మాట్లాడుతున్నాను అంటే, ఇవి భగవంతుడు నాకు యిచ్చిన గొప్ప అవకాశంగా భావిస్తున్నాను. దయచేసి మీ వర్గాన్నీ, స్థావరాన్నీ చూడాలని తపనగావుంది. దయచేసి చూపించవా" అని బ్రతిమలాడే ధోరణితో అన్నాను.

"ఆశ్చర్యంగా నావైపు చూసి నీ పేరు ఏంటి? నీ వెందుకు యిక్కడ వున్నావు" అంది.

నా పేరు అబ్దుల్ సలాం. తల్లిదండ్రులను

ఈ వారం దెయ్యం కథ

చూడటానికి ట్రయినుకు బయలుదేరాను. రైలు యింజను వెడిపోయి ఆగిపోయింది. మా ఇంటికి బయలుదేరాను. నేను పనిచేసేది రాజమెండ్రిలో" అన్నాను.

"అలాగా, మా వర్గ ప్రజలు కాక మనుషులతో మాట్లాడటం నా జీవితంలో యిదే ప్రథమం. మా గురించి పూర్తిగా తెలుసుకొని తట్టుకొనే శక్తి నీలోవుంటే తప్పక చూపిస్తాను. కానీ ఒక విషయం. నీవు మావాళ్లకంట్లో పడ్డావంటే చాలా ప్రమాదం. వాళ్లు నిన్ను గట్టిగా హింసించటమో, చంపటమో చేస్తారు. దానికి సిద్ధమయితేనే రా! నీలున్నంత వరకు రహస్యంగా మా వాళ్లను నీకు చూపిస్తాను. తెలిసిందా!" అని చెప్పి తనవెంట తీసుకొనివెళ్లింది.

ఒక రెండు మైళ్లు సుమారు నడిచాక కర్రీపుతో నుదుటపట్టిన చెమట తుడుచుకున్నాను. నడుస్తూనే వాటర్‌బాటిల్లో నీళ్ల ఒక రెండు గుక్కలు తాగాను. నావద్దనున్న బిస్కెట్ ప్యాకెట్ ఐదు పిల్లలకు యివ్వబోయాను. వెంటనే ఆవిడ కల్పించుకొని అలాంటివి పెట్టకండి పిల్లలకు జబ్బుచేస్తుంది. మా పిల్లలు తినే ఆహారం వేరు. మీ పిల్లలు తినేది వేరు. వాళ్ల చేతుల్లోవున్నవే కాకుండా మా దగ్గరకూడా వున్నాయిగా అంది. కొంగులో కట్టిన మూట విప్పి తీసి చూపించింది. అందులో చిన్నచిన్న పక్షుల ఎముకలు, ఎండిన పేడముక్కలు, బొగ్గు ముక్కలే వున్నాయి. ఇవా మీ పిల్లల చిరుతిండి? అని మనసులో అనుకొని నవ్వుకున్నాను.

ఈపూటకు ఆహారం మా పిల్లలకు సరిపోతుంది. పిల్లు ఎక్కువగా పేచీపెట్టేరకం కాదు లెండి అంది. నా చిరునవ్వు చూచి ఆవిడా నవ్వుతూండి. ఇక మా ఆహారాలు, పడిపట్టు మీరు చూస్తారుగా కంగారెందుకూ త్వరగా నడవండి. మావాళ్లా నేను రాలేదని నాకోసం చెతకటానికి బయలుదేరుతారు అంది. మళ్లీ ఆవిడే అంది. అసలే మా అత్తగారికి కంగారు ఎక్కువ. ఈ పిల్లవాడిని చూడకుండా ఒక గంటకూడా వుండలేదు. ఈ పిల్లవాడూ ఆవిడను వదిలి వుండడు. మా ఈయనకూ కంగారే" అంది.

"సరేపద త్వరగా నడుద్దాము" అన్నాను. ఇంతలో పిల్లవాడు మరీ పేచీపెట్టి ఏడ్చాడు. ఎత్తుకున్న పసివాడిని క్రిందకు దించింది. వాడి నోట్లో ఒక ఎండిపోయిన పేడముక్క పెట్టింది. నిదిషంలో చప్పరించేసి యింకోటి యివ్వమని పేచీపెడుతున్నాడు. ఈసారి వాడిని మందలింపుగా తిట్టి ఊరుకోబెట్టింది.

మళ్లీ నడక ప్రారంభించాం. దారిలో ఒక పెద్ద మట్టిదిబ్బ క్రింద ఆగి మీరు యిక్కడే నిలబడండి. కాసేపు నేను ప్రార్థననేసుకోవాలి అంది. అలా అనగానే నేను ఆగిపోయాను. ఒక గుడ్డపరచి పిల్లలను కూర్చోబెట్టింది. తనూ ఒక గుడ్డ పరచుకొని కూర్చుండి కాసేపు కళ్లు మూసుకొని ధ్యానంలో మునిగిపోయింది. కళ్లు తెరచి పిల్లవాడి మెడలోవున్న తాదీజును తీసి ఏదో మంత్రం జపించి నాకు యిచ్చింది. దీన్ని మెడలో వేసుకోండి. మీరు మావాళ్లకు కనబడరు. కానీ మా జనం మీకు కనబడతారు అని అంది. నేను అలాగే చేసాను. పిల్లలను తీసుకొని మళ్లీ నడక ప్రారంభించింది. ఆవిడను అనుసరించి చాలాదూరం నడిచాను.

ఒక పాడుబడిన భవంతి ముందుకువెళ్లి ఆగింది." మీరు యిక్కడే నిలబడండి. ఆ తలుపాగా చుట్టుకున్న అతనే మా ఆయన. బహుశా నాకోసం ఎదురుచూస్తున్నట్లుంది. మీరువెళ్లి ఆ చేలాడుతున్న మట్టిచెట్టు ఊడ పట్టుకొని గోడ ఎక్కి కూర్చోండి. ఇది పెద్ద ప్రహరీగోడ. ఇక్కడనుండి మా వాళ్లందరూ కనబడతారు. రాళ్లు రప్పలు క్రిందపడకుండా జాగ్రత్తగా కూర్చోండి. మరి నేను వుంటాను" అంటూ నవ్వుకుంటూ వెళ్లిపోయింది.

ఆ భవంతిలో చాలామంది వున్నారు. ఆడవాళ్లు, మగవాళ్లు అందరికీ కూడా కాళ్లూ చేతులూ ముఖాలు వెనక్కి తిరిగివున్నాయి. వాళ్లలో అందమైననాళ్లూ, అందవికారులూ వున్నారు. కొందరు ఒక మాదిరిగా వున్నారు. కొందరు బాతాఖానీ కొడుతున్నారు. కొందరు ఆడవాళ్లు గిన్నెలు తోముకుంటున్నారు. కొందరు పళ్లుతోముకుంటున్నారు. అంటే మనకు పగలైతే

జిన్ జిలామి

వాళ్ళకు రాత్రి. వాళ్లకు పగలైతే మనకు రాత్రి అన్నమాట.

వాళ్ళ అత్తగారు కాబోలు "జిన్ జిలామి" దగ్గరకువచ్చి పిల్లలను తీసుకొని యింతసేపు ఎక్కడకు వెళ్లావు? ఇక్కడ మేము కంగారుపడుతున్నాము. దారిలో యిబ్బందేమి జరగలేదుకదా! అని ఆవిడ సంకలోవున్న పిల్లవాడిని తీసుకొనివెళ్లి ఒక సీసా అందుకుంది. ఆ సీసాలోవున్న చిక్కటి ద్రవాన్ని ఆ పిల్లవాడికి పూసింది. కొద్దిగా నీళ్లు చిలకరించితే బాగా నురుగువచ్చింది. పిల్లవాడి ఒంటికిపూసి, వళ్లంతా చక్కగా రుద్ది స్నానం చేయించింది. పొడిబట్టతో తుడిచింది

ఒకచోట చాలామంది ఆడవాళ్లు చేరి ఏదో రహస్యంగా మాట్లాడుకుంటున్నారు. జిన్ జిలామి వాళ్లదగ్గరకు వెళ్లింది. "నీవు పిల్లలను తీసుకొని అలా వెళ్లావో లేదో ఏం జరిగిందో తెలుసా" అని ఒకావిడ ప్రశ్నించింది.

ఏం జరిగిందేమిటి అని జిన్ జిలామి అడిగింది

"మనవాళ్లు ఒకమనిషిని తీసుకొనివచ్చి ఆ గదిలో కట్టేశారు. నువు ఆ గదిలో కెళ్లకు. ఖబీసీగారి అబ్బాయిని మొన్న చంపేసింది అత నేనట అతని ముఖంచూస్తే జాలివేస్తుంది చాలా అమాయకంగావుంది. మనవాళ్లు ఎముక లగుట్టమీద ద్రొల్లించి కొట్టినా, తిట్టినా మౌనంగా వున్నాడు తెల్లటిబట్టలు తొడిగివున్నాడు తలమీద టోపీ వుంది. భక్తిపరుడంట. మరి యింత గొప్ప నేరం ఎందుకు చేశాడో తెలియటంలేదు మనకు ఏ గొడవజరిగినా మహానుభావుడు ఆ నవీజాగురువుగారే గదా తీర్పుచెప్పేది. ఆయన తీర్పుకు తిరుగులేదుగదా!"

అందులో యింకోఆవిడ యిలా అంది "నవీ జాగురువుగారికి వార్త అందింది ఆయన వచ్చేశారు ఏలహారం తీసుకుంటున్నారు. తీర్పు మీద్పుడే చెప్తేస్తారట. మన అందరిని పెద్ద అరుగువున్న దావివెట్టు దగ్గరకు రమ్మన్నారు చాలామంది వెళ్లి కూర్చొనివున్నారు. మనం వెళదాంపదండి" అంది

నవీజాగురువుగారి కోసం అరుగుమీద పెద్ద చాప పరచి దానిమీద మెత్తని దుప్పటివేశారు పెద్ద తెల్లగడ్డం, జులపాలు వున్న నవీజాగురువుగారు వచ్చి దానిమీద కూర్చున్నారు. ఆడ, మగ అయనకు వంగివంగి నమస్కారం చేస్తున్నారు

అతని ఎదురుగా ఒక కఱ్ఱగుంజ నాటబడివుంది సుమారు 25 సంవత్సరముల వయసున్న ఒక యువకున్ని తీసుకొనివచ్చి ఆ గుంజకు త్రాళ్లతో కట్టేశారు పుత్రశోకంతో ఖబీసీగారి ముఖం బాదతో నిండివుంది కళ్లలో నీళ్లు ధారాపాతంగా కారుతున్నాయి ఆ యువకుని చూసి పళ్లు పటపట కొరుకుతున్నాడు ఆయన కుటుంబసభ్యులు, బందువులు చేరి ఏడుస్తున్నారు

నవీజాగురువుగారు వాళ్లదగ్గరకు వెళ్లి వాళ్లను ఓదార్చారు. ఆ యువకునిదగ్గరకువచ్చి ఖబీసీగారి అబ్బాయిని నీవు చంపావటగదా? ఎందుకు చంపావు? అతను నీకు ఏమి అపకారం చేశాడు? అనే ప్రశ్నలువేశారు వాళ్ల గురువుగారే అన్నారు మా వర్గ ప్రజలు మీ మనుష్యుల జోలికి వెళ్లరు వారిజోలికివస్తే సహించరు. తల వంచుకుంటాంచేం! తల ఎత్తి సమాధానం చెప్పు నీ సమాధానంపై ఈ తీర్పు ఆధారపడివుంది

గురువుగారి ప్రశ్నలకు ముందు కాస్త మౌనం వహించి ఆ యువకుడు యిలా అన్నాడు "నేను వారి అబ్బాయిని చంపలేదు. నేను చంపింది ఒక పాముపిల్లను" అన్నాడు.

"ఓహో లదా సంగతి మా వర్గ ప్రజలు మీ నివాస ప్రాంతాలలో తిరగరు వాళ్ల పిల్లలు మీకు సహజంగా పాములాగానే కనపడతారు. అయినా నీ జోలికి రానప్పుడు ఎందుకు చంపావు? ఆహార సంపాదనకోసం వివిధ ప్రాంతాలలో తిరుగుతుంటారు ఉత్తపుణ్యాన మీ జోలికి రాకపోయినా చంపేయటమేనా? అసలు ఏం జరిగింది? ఉన్నది ఉన్నట్లు చెప్పు ఇది న్యాయస్థానం. నీకు భయంలేదు. ఇక్కడ దోషిని మాత్రమే శిక్షిస్తాం నిరపరాధినికాదు" అని గురువుగారు అన్నారు

"గురువుగారూ నేను చేప్పేది పూర్తిగా వినండి తప్పు నాదైతే మీరు తప్పక శిక్షించండి. నేను ప్రార్థన చేసుకోవటానికి ఇంట్లో చాప పరుస్తున్నాను. నీళ్లకూజా దగ్గర ఒక పాముపిల్ల కనబడింది ఊయ్యాలలో చంటిబిడ్డవుంది. ఈ పాము నా బిడ్డనో భార్యనో, నన్నో చంపవచ్చుగదా. అందుగురించి ఎమ్మల్ని హానికలిగించే ఏ జంతువునైనా సంహరించటం తప్పనిసరిగా చేస్తుంటాము. తప్పు అని ఎవరూ అనరు హానికలిగాక చేసేదేముంది ప్రాణం విలువైనది కనక కాపాడుకున్నాను నేను చనిపోతే నాభార్య పిల్లలు దిక్కులేనివాళ్లు అవుతారు అందుకే ఆ రోజు అలా చేశాను. ఇది న్యాయపరమైనపని అని నా ఉద్దేశం. హత్యచేయాలని తలంపు నాకు లేదు కొట్టినా, తిట్టినా, చంపినా యిక మీ యిష్టం" అన్నాడు.

"గురువుగారు ఖబీసీదగ్గరకు వెళ్లారు చూడు ఖబీసీ! మన బిడ్డల్ని మనం అదుపాజ్ఞలలో వుంచుకోవాలి ఈ అబ్బాయి తన ప్రాణం, తన వారిప్రాణం రక్షించుకోవటానికే ఒక పాముని చంపాడు కానీ బిడ్డను చంపాలి అనే ఉద్దేశం అతనికిలేదు. మనుష్యుల జోలికి మనం వెళ్లం. ఎందుకో తెలుసా? ఇది భగవంతుని ఆజ్ఞ. దాన్ని మనం నిర్వర్తించాలి మనం జీవితాంతం ఈ నియమాన్ని పాటించాల్సిందే ఎందుకో తెలిసా? మానవులుకూడా మనలాంటి భగవత్సృష్టే కనక వాళ్లజోలికి, వాళ్ల స్థావరాలకు మనం వెళ్లకూడదు వాళ్లు మన స్థావరాలకు రారు వాళ్లు యింటిలోనికి నీ బిడ్డ వెళ్లబట్టే భయంచేత అతను చంపేశాడు వెళ్లకుంటే ఈ సమాదం రాదుగదా!"

భగవంతుడు మానవుల్ని మట్టితో సృష్టించాడు వాళ్లకు అణుకువ ఎక్కువే. మన వర్గాన్ని అగ్నిజ్వాలతో సృష్టించాడు. మనకు వాళ్ల కన్నా మించిన శక్తి, యుక్తి, గర్వం వున్నాయి. ఆ గర్వాన్నే వదులుకోవాలి. నిత్యం భగవంతుని ధ్యానంలోగడిపేది దేవతలు. వాళ్లను వెలుగుతో సృష్టించాడు. ఇదే సృష్టి రహస్యం దేవతలకు మల మూత్ర విసర్జన వుండదు. వాళ్లు పవిత్రులు. మంచిపనులలో ఎప్పుడూ నిమగ్నమైవుంటారు మనుష్యులలోను దుర్మార్గులు వున్నారు. మనలోనూ దుర్మార్గులు వున్నారు మనం ఆహార సంపాదనకోసం ఎన్నిపాట్లు పడుతు



న్నామో అలాగే మానవులుకూడా ఆహార సంపాదనకోసం అలా పాట్లు పడుతున్నారు. భూమి అంతం అయ్యేవరకు కష్టపడి బ్రతకాల్సిందే. ఒక రిజోలికి యింకొకరు వెళ్లకూడదు. ఎవరిదారి వారిది అని దీర్ఘమైన ఉపన్యాసం యిచ్చి, గురువుగారు ఆ యువకుని వెళ్లమన్నారు. అంతేకాకుండా అతన్ని ఎక్కడనుంచి తెచ్చారో అక్కడే వదలిరమ్మన్నారు. ఆ యువకుని ముఖంలో సంతోషం తాండవమాడింది.

నవీనాగురువుగారు బంధవిముక్తుడైన కుర్రవాడిని సమీపించి యిలా అన్నారు:

"బాబూ మా వర్గం మీ మానవ సృష్టిలాంటి మరొక దేవునిసృష్టి. మీ మనుష్యులు మమ్మల్ని దయ్యాలని, భూతాలని, పిశాచాలని, ప్రేతాత్మలని అభూతకల్పనచేసి భయపడుతుంటారు. అది మీ భ్రమ. మానవుని దౌర్బల్యాన్నిబట్టి మీలో కొందరు సొమ్ము దండిగా సంపాదిస్తారు. ఇది వాళ్లు సుఖపడటానికే. ఇవి మూఢ విశ్వాసాలు, వాళ్లు శక్తిహీనులు, వారిమాటలు నమ్మకండి. అంతేకాదు మా స్త్రీలు వాళ్ల భర్తల అదుపాజ్ఞలలో వుంటారు. మీ మనుష్యుల జోలికి అసలు వెళ్లరు. కామిని, శాకిని, ఢాకిని అనే ఆడపిశాచాలు మీ మగవాళ్లను బాధిస్తారని నమ్మేవాళ్లూ వుండబట్టే నమ్మించేవాళ్లు తయారౌతున్నారు. అటువంటి భ్రమలలోపడి విలువైన జీవితాన్ని దుర్వినియోగం చేసుకోకండి. నీవు వెళ్లి సుఖసంతోషాలతో హాయిగా, నిర్భయంగా బ్రతుకు. ఈరోజు నీ ప్రార్థనాబలమే నిన్ను మానుంచి పాడింది. సృష్టికర్తను మరచిపోకు. చీకటిలో తిరగరాని స్థలాలలో తిరక్కు నాయనా. అది నీకు అనర్థం. కామం, క్రోధం, ఈర్ష్య, ద్వేషం నీ అంతఃశత్రువులు. వీటినుంచి నీ మనస్సును కాపాడుకో, సాటి మనిషిమీద ప్రేమాభిమానాలు కలిగివుండు. వెళ్లిరా నాయనా! వెళ్లిరా" అని చెప్పి పంపివేశారు.

గురువుగారు వెళ్లిపోయాక మిగతావారు కూడా ఎవరిపనులకు వాళ్లు వెళ్లిపోయారు.

జిన్‌జిలామి యిచ్చిన తావీజు ధరించి గోడ మీద కూర్చున్న నన్ను, ఎవరూ గమనించలేదు. వింతప్రపంచాన్ని, వింతవింత విషయాలను చూసే భాగ్యం లభించింది. ఆవిడ యిచ్చిన తావీదులో ఎంత మహాత్మ్యముంది. సరే! మన గమ్యం చేరుకోవాలి అని నిర్ణయించి మెల్లగా మఱ్ఱిచెట్టుకు వ్రేలాడుతున్న ఊడ సాయంతో ప్రహరాగోడ దిగిపోయాను. వచ్చినబాటనే మళ్లీ నడకసాగించాను.

దారిలోని మఱ్ఱిచెట్టుక్రింద జిన్‌జిలామి నాకోసం ఎదురుచూస్తుంది. మొదటిసారి జిన్‌జిలామిని చూసినపుడు గండె గుభేలుమంది. ఇప్పుడు ఆవిడ నాకు మంచి స్నేహితురాలు. ఆవిడ్ని సమీపించాను.

"వెళ్లిరండి, సుఖంగా వెళ్లిరండి" అంది నవ్వుతూ. వాసారా మా వింతప్రపంచం. మీకు భిన్నంగా వుందికదూ అంది.

"జిన్‌జిలామి నీకు దన్యవాదాలు. నీవు నాకు కనపడటమే ఒక గొప్పవరం. మీ వర్గ ప్రజల మంచితనం నన్ను ఆకర్షించాయి. ఒక వింతప్రపంచం నాకు చూపించావు. ఇక ఎవరి మాటలకు, మాయమాటలకు నేను లొంగను. నిస్వార్థమైన జీవితాన్ని సాగిస్తూ, కష్టపడి బ్రతికి, మరొకరికి కష్టాల్లో సహకరిస్తాను. దయ్యాలలో యింతక్రమశిక్షణ వుండబట్టే వాళ్లపరిధి దాటి, మానవపరిధిలోకి ప్రవేశించవు అన్న నగ్నసత్యం తేటతెల్లమయింది.

క్రిమికీటకాదులైనా, క్రూరమృగాలైనా వాటి పనిలో అవి వుంటాయి. వాటికి అడ్డుతగిలినా, వాటిజోలికి వెళ్లినా అవి సహించవు. అప్పుడే మనకు హాని కలిగిస్తాయి. శుభ్రత, సరియైన వాతావరణం, సరియైన రక్షణలోవుంటే భయంలేదు. భగవంతుడు తెలివితేటలు, మంచి చెడుల విచక్షణాజ్ఞానాన్ని, పల్కును యిచ్చాడు. మానవజన్మకు భగవంతుడు ఏ కొరతనూ పెట్టలేదు. మంచిని ప్రేమించి, చెడును సాధ్యమైనంతవరకు కూకటివేళ్లతో తొలగించటానికే పాటుపడాలి. నా సందేహాలకు , సమాధానం దొరికింది.

బాబోయ్ దయ్యాలు

అని యిక నేను భయపడను. నీవు నాకు ఉపకారంచేసావు. ప్రత్యుపకారం చేసే శక్తి నాకు లేదు. భగవంతుడు నీకు మేలుచేస్తాడు. ఇక వస్తాను. నీ పిల్లలకు నా ముద్దులు"అని వీడ్కోలు పలికి ఆనందంగా ఇల్లు చేరాను. ●

జరీనా పడుచు మొగుడు చిలిపి చేష్టలు

నటి జరీనావాహెబ్ తన పడుచు భర్త ఆదిత్యపంచోళీ చేష్టలతో విసిగిపోతోంది. ఆ దంపతులకు యిప్పటికే ముద్దులొలికే చిన్నారి పాప వుంది. ఆదిత్య రాసక్రీడలు జరీనాకి తలనెప్పి అయ్యింది. ఇటీవల దక్షిణాది 'ఉస్తాద్ తారా'తో హద్దులు మీరుతున్నాడని తెలుసుకొని గడపలో కాలు పెట్టొద్దని శాసించింది. విడాకులు యిస్తానని బెదిరించింపట. దాంతో అయ్యగారు యిల్లు చేరినా జరీనా మళ్లీ గర్భవతి అయ్యేటప్పటికి తన పాత ధోరణులోకి వెళుతున్నాడు.